# తీపిగుర్తు

గోలి గురుప్రసాదరావు

హల్లో శ్రీ! మృదు మధురంగా, వీణ మీటినట్టుగా, కోయిల పాడినట్టుగా పిలిచింది దమయంతి.

శ్రీకాంత్ చురుగ్గా చూశాడు- "మిస్! నా పేరునలా సగం "కట్" చేసి పిలవ్వద్దని లక్షసార్లు చెప్పాను!"

"ఓహో! లక్షసార్లే! అంటే నా పేరు నన్ని మార్లు ధ్యానించినట్టే కదా! థేంక్యూ....అయితే ఓ షరతు! మన స్నేహాన్ని కట్ చేయనని మాటిస్తే, నిన్ను పూర్తి పేరుతో పిలుస్తా, ఓ.కె.?" మత్తుగా చూస్తు చెప్పింది.

ఆమెకేసి తీవ్రంగా చూసి, గేటు తీసుకొని, మౌనంగా తన ఇంట్లోకి నడిచాడు శ్రీకాంత్.

వెళ్తున్న అతన్ని చూస్తూ, మనస్సులోనే ఏవేవో ఊహ తోరణాలల్లుకోసాగింది దమయంతి. పాతికలోపే ఉంటుందామె వయస్సు! ఆమె శరీరచ్ఛాయ ముందు దిగదుడిపే తొలి ఉషస్సు! సప్త వర్ణములను కలబోసి సకల సౌందర్యాలను కరిగించి, ప్రత్యేక శ్రద్ధతో ఆమెను రూపుదిద్దాడేమో సృష్టికర్త అనే అభిప్రాయం దమయంతినోసారి చూడగానే కలుగుతుంది.

❊ ❊ ❊

ఏడాది క్రితం మాట అది!....అప్పటికింకా అవివాహితుడుగా వున్న శ్రీకాంత్ అంటే పడిచచ్చేది—దమయంతి! ఎలాగైనా అతనితోనే తన వివాహం జరిగిపోవాలనుకునేది తన ఇంటికెదురుగా ఓ గదిలో అద్దెకుండేవాడు శ్రీకాంత్. ఏదో ఆఫీసులో స్టెనోగా పనిచేస్తున్నాట్ట! చక్కని అందగాడు! ఆకర్షించే రూపంతో, ఠీవిగా, హుందాగా ఉండేవాడు! అందుకే కాబోలు తను అతనంటే ఇంత మైకంలో పడుతోంది! కాని....కాని తన ప్రేమను, ఆరాధనను ఓ మూల విసిరికొట్టి, పల్లెటూర్లో ఉండే తండ్రి చూసిన సంబంధాన్ని ఒప్పుకొని, చక్కగా పెళ్ళిచేసుకున్నాడు!

సునంద!—తనకంటే అందమైందా అంటే అదేంకాదు తన ముందు వెలవెల బోతుంది అది! మరి "కట్నం" కోసమా అనుకుంటే- అతనసలు ఏ విషయంలోనైనా "కట్నం" ప్రసక్తి వస్తే మండి పడేవాడని సునందే చెప్పిందోసారి తనతో.

*మరి తనకేంతక్కువ?!*

తననెందుకు చులకన చేశాడు శ్రీకాంత్? ఆ కసి, కోపంతో చివరికి తనతల్లి పోరు పెట్టే సంబంధాన్నే ఒప్పుకుంది దమయంతి ఆమె తల్లి ఏదో మొండి వ్యాధి తీసికుంటూ, చివరి శ్వాస తీసుకునే ముందు, తన కూతురి పెళ్ళి కళ్ళారా చూసి, మరీ చనిపోయింది. శ్రీకాంత్ మీద కసితో తను మరో పెళ్ళి చేసుకుంది గానీ, తనిప్పటికీ అతన్నే మనసారా వాంచిస్తున్నట్టు తెలుసుకుంది దమయంతి. అప్పట్నుంచీ అతన్ని ప్రత్యక్షంగా, పరోక్షంగా కవ్వించడమే తన ధ్యేయంగా ప్రవర్తించసాగింది. ఎలాగైనా తన "శ్రీ"ని ఓ సారి బిగియారా హత్తుకోవాలి! అతని కమ్మని కౌగిల్లో తను కరిగిపోవాలి.

కానీ-ఎలా?!....

శ్రీకాంత్ భార్య-సునందా పరమ నిష్టాపరురాలు! పూజలు, నోములు, వ్రతాలలో ఆమె ఎప్పుడూ బిజీగా వుంటుంది. ఆ అవకాశాన్నే తను సద్వినియోగం చేసుకోవాలి అంతే! అదే మార్గం!

❊ ❊ ❊

సునందా! ఫస్ట్ షో పిక్చర్‌కెళ్దాం, రెడీకా! భార్యతో చెప్పాడు శ్రీకాంత్. అలాగేనంటూ తలూపిన, సునంద వెంటనే నాలుకొరుక్కుంది.

"అరెరే! ఇవ్వాళ భజన మందిరంలో పురాణ కాలక్షేపంగా-ఏదో హరికథ వుందండీ? తప్పకుండా వెళ్ళాలి మీరు రాకూడదు?" భక్తి తన్మయత్వంలో మునిగిపోతున్న భార్యను చూసి, చిన్నగా నవ్వాడు శ్రీకాంత్.

"చూడోయ్! ఎప్పుడూ పురాణాలూ-పూజలు కాకపోతే, కాస్త రిలాక్స్‌గా పార్కుకు గానీ, పిక్చర్‌కుగానీ వెళ్దామని అన్నావా ఎప్పుడైనా?

సునంద వెంటనే లెంపలేసుకుంది "తప్పండీ! కళ్ళుపోతాయ్! ముందుగా ఆ భగవంతుడిని పూజించాలి, ధ్యానించాలి ఆ తర్వాతే ఏదన్నా! ఆ భక్తిలో వున్న ఆనందం, తృప్తి మరెక్కడా దొరకదండీ!"

సునంద మాటలకు తలపట్టుకున్నాడు శ్రీకాంత్ "ఇదెక్కడి మేళంరా, బాబూ! భర్తను సంతోషపెట్టడం మానేసి, భగవంతుడంటూ పట్టుకుని వ్రేలాడుతుందే!

తనేమైనా అంటే సునంద బాధ పడ్తుంది! ఆ బాధ తను చూడలేడు, కాస్సేపాగి, చెప్పాడు శ్రీకాంత్ "సరేనోయ్, తప్పుతుందా! నువ్వు హరికథా కాలక్షేపానికెళ్ళి "కాలక్షేపం" చేసిరా నేనిక్కడే పుస్తకాలతో, రేడియోతో కాల "జపం" చేస్తా"

సునంద నవ్వుకుంటూ, వంటగదిలోకి వెళ్ళింది.

అప్పుడే—సునందతో ఏవో కబుర్లు చెప్పుకుందామని వస్తోన్న దమయంతి చెవినబడింది- సునంద శ్రీకాంత్‌ల సంభాషణ.

అంతే! గుమ్మం అవతలే నిల్చుని శరవేగంతో ఆలోచించింది దమయంతి....ఒకటి....!రెండు!....మూడు!....పది క్షణాలు గడిచాయ్!

దమయంతి ఓ నిర్ణయానికొచ్చింది. లేత చిగురుటాకుల్లాంటి ఆమె పెదవులపై ఓ చిరు దరహాసం ప్రత్యక్షమైంది, వెంటనే వెనక్కు తిరిగి, తన ఇంటికేసి నడిచింది

❊ ❊ ❊

తలుపుపై టకటకమని శబ్దం వినరావడంతో "ఎవరది?" అడిగాడు శ్రీకాంత్,

సమాధానంగా గాజుల గల గల మళ్ళీ తలుపు తట్టిన శబ్దం భజన మందిరానికి వెళ్ళిన సునంద కానీ తిరిగి వచ్చిందేమో అనుకుంటూ, లేచివెళ్ళి, తలుపు తీసిన శ్రీకాంత్ తెల్లబోయాడు,

*ఎదురుగా దమయంతి!*

వనకన్యలా కురులు విరబోసుకొని, సౌందర్య దేవతల వెలుగుతోంది అప్పుడే స్నానం చే

సింది కాబోలు లగ్జరి సోప్ తాలూకు గంధ సువాసనలు గాల్లోకి ప్రయాణించి తీయని మైకాన్ని సృష్టిస్తున్నాయ్.

ఒక్క క్షణం శ్రీకాంత్ గుండె లయ తప్పింది. వెంటనే తమాయించుకుంటూ ప్రశ్నించాడు– "మీరా! ఏమిటిలా వచ్చారు?!"

దమయంతి కిలకిల నవ్వింది—అతని మనస్సును కల్లోల పరిచేలా! ఆమె తెల్లని పలువరుస ముత్యాల్లా తళుక్కున మెరిసింది అతని ఎదను మురిపించేలా.

"మీరా"ను కాదు శ్రీ: దమయంతిని!" ఆమె చొరవకు, లౌక్యానికి చకితుడైనాడు



"అవును శ్రీ! పిచ్చే! నీ పిచ్చి! ప్రేమ పిచ్చి!...." అతనికేసి ఆర్తిగా చూస్తూ అంది.

"నో! నీది ప్రేమకాదు! కామం! కామ పిచ్చి పట్టింది నీకు చూడు దమయంతీ! ఇలా పరాయి మగాడి దగ్గర అసభ్యంగా ప్రవర్తించడానికి నీకు సిగ్గుగా లేదూ?!...."

చెంగున స్ప్రింగ్ కాట్ పైనుండి గెంతింది దమయంతి.

అతన్ని చూస్తూ, విలాసంగా నవ్వింది "సిగ్గా? అసభ్యతా?! అంటే ఇవేకదూ!!"

శ్రీకాంత్ "అరే ఇదేమిటి?" అనేలోపునే దమయంతి తన పైట జార్చింది! సమున్నత శిఖరాల్ని పోలిన ఆమె గుండెలను చూసి శ్రీకాంత్ కళ్ళు వెడల్పయ్యాయ్!

మరు క్షణంలో-ఈ విరహాన్ని నే తాళలేనంటూ ఆమె ఒంటిపైని చీరె ఆమెను వదిలీ....ఫ్యాన్ గాలికెగిరి ఓ మూల కుప్పగా పడింది.

శ్రీకాంత్ కళ్ళు రెప్పలు వేయకుండా చూస్తున్నాడు!

మరో నిమిషంలో-దమయంతి వివస్త్రగా శ్రీకాంత్ ఎదురు నిలిచింది.

అజంతా, ఎల్లోరా శిల్పాలకు గనీ ప్రాణాలు పోస్తే-దమయంతిలా వుంటాయా?!

ఆ బ్రహ్మదేవుడు ఏ కళనున్నాడో ఈ పడతినింత అందంగా సృష్టించాడు!

ఆమె వొంపుల్లో ఉరకలెత్తే-నయాగరా జలపాతాలు!

ఆ సొంపుల్లో మెరిసే- నీలి వజ్రపు కాంతులు!

ఆ లోతుల్లో కురిసే అమృత రస ధారలు!

ఏ కవీ సంపూర్ణంగా వర్ణించలేని అపూర్వమైన, అపురూప సౌందర్యం ఆమెది!

శ్రీకాంత్ ఆమెను నఖ శిఖ పర్యంతం పరిశీలనగా, సంభ్రమాశ్చర్యాలతో చూస్తుండగానే దమయంతి అతన్ని సమీపించింది.

మరో క్షణంలో ఆమె అతని కౌగిల్లో ఇమిడి పోయేదే!

అతని మెదడులో ఎక్కడో ఏదో షాక్ ఛెళ్ళున కొరడాతో అదిలించినట్టు ఉలిక్కిపడ్డాడు సాలోచనగా రిస్ట్‌వాచ్ కేసి చూశాడు.

"ప్లీజ్ దమయంతీ! త్వరగా వెళ్ళిపో! సునంద వచ్చేటైమయింది"

దమయంతి వీల్లేదన్నట్టుగా తల ఊపింది.

రెండు పెదవులు బిగించి శ్రీకాంత్ నచ్చచెప్పాడు" ఇవ్వాల్టికి నన్నొదిలెయ్, కావాలంటే రేపు కలుద్దాం. దమయంతీ!

దమయంతికి లోలోన సంతోషమేసింది. ఎలాగైతేనేం అతన్ని తన దారికి తెచ్చుకోబోతుంది అతన్ని మరీ రెచ్చగొట్టనక్కర్లేదు నేలపై పడివున్న దుస్తులనందుకోడానికి అడుగులేసింది ఇంతలో శ్రీకాంత్ అన్నాడు.

"దమయంతీ! ఓ సాయం చేస్తావూ?!"

ఆశగా అతనికేసి చూసింది "ఏమిటి?"

శ్రీకాంత్ నవ్వుతూ చెప్పాడు "సింపుల్! రేపు మళ్ళీ మనం కలుసుకునే వరకు నీ గుర్తుగా ఇవ్వవూ?!"

చిన్నగా నిట్టూర్చిన- దమయంతి "అది" శ్రీకాంత్ కందించి, దుస్తులు ధరించి, తలుపు తెర్చుకుని వెళ్ళిపోయింది.

తను కోరిందీ-దమయంతి ఇచ్చినదానివల్ల కలిగే పరిణామాల పర్యవసాలను ఊహిస్తూ, సునంద రాకకోసమై ఎదురు చూడసాగాడు శ్రీకాంత్.

ఉదయాన్నే ఇల్లు ఊడుస్తున్న సునంద మంచం క్రింది ఓ "వస్తువు"ను చూసి ఉలిక్కి పడింది!

బ్రా మంచం కింద వుండటం ఆశ్చర్యం కాదు. కాని అది తనుధరించే కంపెనీవి కాకపోవడంవల్లే సునందకు ఆశ్చర్యము, అనుమానమూ కలిగాయ్.

ఇంతకీ ఈ "బ్రా" ఎవరిది? ఆ! దమయంతిది కదూ?!


అది ఇక్కడికెలా వచ్చింది?! రాత్రి తాను భజన మందిరానికి వెళ్ళినప్పుడు దమయంతితో ఈయన గానీ... ఛీ! ఛీ!.... ఆలోచించడానికే అసహ్యమేసింది! చీపురును ఓ మూల విసిరేసి, ఆలోచిస్తూ కూడ్చుంది సునంద, ఆమె అంతరాత్మ వివేకాన్ని ప్రబోధిస్తుంది.

తన అజ్ఞానాన్ని తెలుసుకోమని హెచ్చరిస్తోంది. చివరికి అంతరాత్మ హితవే గెలిచింది.

ఆ రోజు- సాయంత్రం శ్రీకాంత్ ఆఫీసు నుండి ఇంటికి తిరిగిరాగానే, సునంద

నగ్న చిత్రాలు చిత్రించడంలో ప్రపంచ ఖ్యాతి చెందిన చిత్రకారుడు 'మైఖెల్ ఎంజీలో'. ఇటలీకి చెందిన ఈయన తన జీవితాన్ని చిత్రరచనకు అంకితమిచ్చాడు. ఈయన చిత్రాల విలువ లక్షల్లో వుంటుంది.

ఇటీవల లండన్ మ్యూజియంకు చెందిన మైఖెల్ ఎంజీలో చిత్రించిన పురుష నగ్న చిత్రం మాయమైంది..



## మాయమైన పురుష నగ్న చిత్రం

నవ్వుతూ ఎదురు వెళ్ళి చెప్పింది "త్వరగా రెడీకండి. సినిమాకు వెళ్దాం...."

శ్రీకాంత్ కళ్ళు నులుముకున్నాడు– తను కలగంటున్నాడేమోనని. "కలకాదు-కల్లగాదు! నిజంగానే చెబుతున్నానండీ! త్వరగా స్నానం చెయ్యండి! వేణ్నీళ్ల పెట్టాను."

శ్రీకాంత్ భార్యకేసి చిలిపిగా చూశాడు "ముందుగా ఓ "అప్లికేషన్" ఇచ్చేసెయ్యి! ఆ తర్వాతే స్నానం. సినిమా వగైరా!"

"అప్లికేషనంటే?" అమాయకంగా ప్రశ్నించింది సునంద.

"ఇది!" ఆమెను దగ్గరకు లాక్కొని. గట్టిగా తనకేసి హత్తుకొని. ఆమె పెదవులపై ముద్దు పెట్టుకుంటూ చెప్పాడు శ్రీకాంత్


సునంత ఎప్పట్లా "పాపం. కళ్ళు పోతాయండీ!" అన్లేదు. చిరునవ్వుతో. సిగ్గులొలక బోస్తూ– తనే స్వయంగా మరో "వెచ్చని అప్లికేషనిచ్చి". భర్తను బాత్‌రూమ్‌లోకి తీసి కెళ్ళింది.

దమయంతికి. శ్రీకాంత్ ఓరోజూ ఏకాంతంగా చిక్కలేదు. ఓ సారి అతనితో ఏదో మాట్లాడాలని ప్రయత్నించింది. కాని శ్రీకాంత్ వెంటనే ఓ కాగితంపై ఏదో రాసి. ఆమెకిచ్చి. వెళ్లిపోయాడు. కాగితం మడత విప్పి. చూసింది. "థేంక్స్! నేనడిగిన సహాయం చేసినందుకు! ఆ రోజు నీవు నాకిచ్చిన "తీపిగుర్తు" వల్లే నా భార్య పరివర్తన చెంది. ఇప్పుడు నాకనుగుణంగా వుంటోంది! మరో విషయం దమయంతీ! నువ్వు అందమైనదానివే. నిజానికి నా భార్యకంటే అందమైన దానివి! కానీ. ఒక్కోసారి ఒకవ్యక్తికి ఎదుటి మనిషి ఇష్టం కలిగించొచ్చు. లేదా అయిష్టం కల్గించొచ్చు.

దానికి ప్రత్యేక కారణాలంటూ ఏమీ ఉండవ్. మనిషికుండవల్సింది గుణం సౌందర్యమున్న హృదయం! నీ మనస్సు నొప్పించేలా నేనెప్పుడైనా ప్రవర్తించి వుంటే క్షంతవ్యుణ్ని! నిన్ను నిజంగా లోబర్చుకోవాలని నేననుకుంటే- ఎప్పుడో- ఏడాది క్రితమే జరిగేది. కానీ. అవకాశముండీ నిన్ను నేను దూరంగా ఎందుకు ఉంచాను! అర్థం చేసుకో దమయంతీ!

నీవు ఇంతకాలం నాపై చూపిన ప్రేమను, ఆరాధనను. ఆప్యాయతల్ని ఇక ఇప్పట్నుంచి నీ భర్తపై చూపు. అప్పుడే నీకు తెలుస్తుంది నా మాటల్లోని పరమార్థం. నన్ను అర్థం చేసుకుంటావనే ఆశతో—" ఎందుకో కళ్ళుమూసుకున్న దమయంతి కనుల నుండి రెండు వెచ్చని కన్నీటిబొట్లు జారి ఆ కాగితంపై పడ్డాయ్!

# గ్యాలన్ పెట్రోల్‌తో 1721 మైళ్ళు



కేవలం 10.000 రూపాయల ఖర్చుతో గ్యాలెన్ పెట్రోలుతో 1721 మైళ్ళు ప్రయాణించగల 50 సి.సి. మోటార్ కారు తయారు చేశాడు డచ్ ఇంజనీరింగ్ స్టూడెంట్ పెర్విస్. ఈ 'పొదుపు వాహనం' మీద ఒక వ్యక్తి మాత్రమే ప్రయాణించే వీలు ఉంటుంది.

